### భోగి ముచ్చట్లు



సంక్రాంతికి ముందు రోజు భోగి జరుపుకొంటారు. ఈ రోజు సూర్యుడు ధనుష్ రాశిలోంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. స్వర్గలోకపు వాకిళ్లు తెరుస్తారని నమ్మకం ఉన్నది. మన రాష్ట్రంలో భోగిగా, రాజస్థాన్‌లో మకర సక్రాత్‌గా, పంజాబ్‌లో హరిగా, నేపాల్‌లో మాఘె సంక్రాంతిగా, థాయిలాండ్‌లో సోంగ్‌క్రమ్‌గా, మయన్మార్‌లో థింగ్‌యాన్‌గా, అస్సాంలో బోగళిబెహుగా, తమిళనాడులో పొంగల్‌గా, ఒడిశాలో కొత్త సంవత్సరం ప్రారంభంగా భోగిని నిర్వహిస్తారు. పాత వస్తువులన్నింటినీ అంటించి భోగి మంటగా అభివర్ణిస్తూ మంట చుట్టూ బొడ్డెమ్మలు ఆడడం ఆనవాయితీ. అలాగే మహిళలు సంక్రాంతి నోములు ఆచరిస్తారు. ఈరోజు నువ్వులు, బెల్లం, గుమ్మడి కాయలు, కూరగాయలు దానం చేస్తారు. చిన్నపిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదిస్తారు. ఇలా చేస్తే విష్ణుమూర్తి స్వయంగా పిల్లలను దీవిస్తాడని ప్రతీతి.

**నేడు భోగి, రేపు సంక్రాంతి ఎల్లుండి కనుమ**

**సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి..** పుడమి తల్లి పసిడి పంటలు అందించగా.. ప్రకృతి సింగారించుకుని పర్వదినానికి స్వాగతం పలుకగా... పట్టు పరికిణీలతో ఆడపడుచులు సందడి చేయగా.. ఇలా మూడ్రోజుల ముచ్చటైన పండుగ.. ముత్యాల ముగ్గులతో లోగిళ్లు నిండగా.. భోగ భాగ్యాలతో భోగి చేసుకోగా.. సంక్రాంతి సకల సంపదలు తేగా.. కనుమ కలిసి మెలిసి ఉండాలని దీవించే పొంగల్.. అష్టైశ్వర్యాలు సిద్ధించాలని.. ఆయురారోగ్యాలు సొంతమవ్వాలని.. మనసారా ఆకాంక్షిస్తూ.. కనువిందుగా నిర్వహించే పండుగ. తెలుగు లోగిళ్లలో నిండైన కాంతి.. గొబ్బెమ్మలు, నవధాన్యాలు, పతంగుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువులు.. కోడిపందేలు.. ఇలా పల్లె వాకిట ఆనందాన్ని నింపే పర్వదినం సంక్రాంతి. ఆదివారం నుంచి పండుగ షురూ కానున్నది. దీంతో ప్రతి ఇల్లు కూడా రంగుల హరివిల్లు కానున్నది.

– గద్వాల టౌన్/వనపర్తి, జనవరి 13

### సజ్జ రొట్టెలు ప్రత్యేకం



సంక్రాంతి పండుగకు సజ్జ రొట్టెలు ప్రత్యేకం. భోగి, మకర సంక్రాంతి పర్వదినాల్లో తీపి వంటకాలతో పాటు ప్రత్యేకంగా ఈ రొట్టెలను ఆరగిస్తారు. వీటిపై నూగులను అంటించి, కలగూరలతో కలిపి తింటే ఆ రుచే వేరు.

### నేడు అన్నాసాగర్‌కు కేటీఆర్ రాక



భూత్పూర్, జనవరి 13 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మరణించగా ఆదివారం మండలంలోని అన్నాసాగర్‌లో ఏకాదశ దినకర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్యాహ్నం 12:30గంటలకు వస్తున్నట్లు తెలిపారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



పూడూరులో క్రీడాకారులనుప రిచయం చేసుకుంటున్నఎమ్మెల్యేబ ండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్, జనవరి 13 : క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీరెల్లిలో శనివారం చంద్రవర్ధన్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. అలాగే పూడూరులో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించగా, ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రారంభించారు.

## ఉత్సాహంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

ఉండవెల్లి, జనవరి 13 : మండలంలోని పుల్లూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తులు శనివారం జాతీయస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ, పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చల్లా గిరిధర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

### మొదలైన సందడి

సంక్రాంతి సందడి మూడ్రోజుల ముందే మొదలైంది. బతుకు దెరువు కోసం దూరప్రాంతాలకు వెళ్లిన కూలీలు సైతం సొంతూళ్లకు చేరుకుంటున్నారు. బంధువులు, ఆత్మీయుల పలకరింపులతో ఇండ్లన్నీ కళకళలాడుతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. వాకిళ్లలో ధాన్య రాశులు అనుకున్నంత కనపడకపోయినా ఉన్నంతలో పేద, మధ్య తరగతి కుటుంబాలు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా పండుగను జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. రంగుల కొనుగోళ్ల కోసం వచ్చిన మహిళలు, పండుగ సరుకులు కొనడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కేంద్రం సందడిగా మారింది.

# సంబురాల సంక్రాంతి

సంబురాల సంక్రాంతి రానే వచ్చింది. సిరులెన్నో తెచ్చింది. ఈ పండుగ ఎన్నో సంప్రదాయాలు, రంగులతో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా పల్లెటూర్లలో డూడూ బసవన్నలు, హరిదాసులు, పగటి వేషగాళ్లు, ఎడ్ల పందేలు, కుర్వ డోళ్ల సందడి మరింత ఆకర్షణీయంగా నిలుస్తాయి. పంట చేతికొచ్చిన తర్వాత రైతులు సంతోషంగా జరుపుకొనే పెద్ద పండుగ. ఏడాది కాలంలో ఆరు నెలలు ఉత్తరాయణం అని, ఆరు నెలలు దక్షిణాయణమని అందరికీ తెలిసిందే. ఇంతటి ప్రాముఖ్యత గల సంక్రాంతి పండుగ విశేషాలనుతెలు సుకుందామా..

### మకర సంక్రాంతి..

నక్షత్రాలన్నింటినీ కలిపి 108 పాదాలుగా.. 108 పాదాలను 12 రాశులుగా విభజించారు. ఈ నెలలో సూర్యుడు ధనురాశి నుంచి మకర రాశిలో ప్రవేశిస్తాడు.. అందుకే మకర సంక్రాంతి అంటారు. తెలంగాణ ప్రాంతంలో నువ్వులు, బెల్లం, కలిసి లడ్డూలు, నువ్వుల రొట్టెలు, చెకోడీలు, చకినాలు వంటి వంటలు తయారు చేస్తారు. అలాగే కూరగాయాలన్నింటినీ వాయనంగా సమర్పించుకుంటారు. మకర సంక్రమణం రోజు నువ్వుల నూనెలో మహాలక్ష్మి కొలువై ఉంటుందని ప్రతీతి. తలకు నూనె రాసుకుని శనగపిండితో స్నానం చేస్తే సకల భాగ్యాలు కలుగుతాయన్నదివిశ్వాసం.

### తండ్రీకొడుకుల అనుబంధానికి..

సంక్రాంతి పండుగ తండ్రి, కొడుకుల అనుబంధానికి ప్రతీక అని ఎంతమందికి తెలుసు. ఆ తండ్రీకొడుకులు ఎవరు అనుకుంటున్నారా.? వారే సూర్యుడు, శని. మకర రాశి అధిపతి అయిన శనీశ్వరుడి ఇంటికి ప్రతి ఏడాది సంక్రాంతి రోజున మాత్రమే సూర్యుడు వెళ్తాడని, అందుకే సంక్రాంతికి సూర్య, శనిల అనుబంధానికి ప్రతీకగా చెప్పుకుంటారు. అంతేకాక భగీరథుడు తపస్సు చేసి గంగను భూమిపైకి రప్పించినది కూడా ఈరోజే అని పురాణాలు చెబుతున్నాయి.

### కనుమ పండుగ

మూడ్రోజుల పాటు జరుపుకొనే సంక్రాంతి పండుగలో కనుమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పండుగను పశువుల పండగగా జరుపుకోవడం ఆనవాయితీ. కనుమ అంటే పశువు అని అర్థం. ఏడాదిపాటు పొలం పనుల్లో తమకు చేదోడు వాదోడుగా ఉన్న పశువులను పూజించడం ఆనవాయితీ. పుశువులు, కొట్టాలను అలంకరిస్తారు. పొంగలిని నైవేద్యం గా సమర్పిస్తారు. అలాగే నేవైద్యాన్ని పొలంలో చల్లి పాడి పంటలు బాగా పండాలని వేడుకుంటారు.

### ముగ్గుల సంస్కృతి

ముగ్గుల సంస్కృతి ఈ నాటిది కాదని, ఈ సంప్రదాయం వేలాది ఏళ్ల నాటి మొహంజొదారో, హరప్పా నాగరికతల నుంచి మొదలైందని చెబుతారు. అదే సంస్కృతిని నేడు దేశమంతటా, వివిధ రాష్ట్రాలలో జరుపుకొనే భోగి, సంక్రాంతి, కనుమల రోజు ఆడపడుచులు తమ ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులను వేస్తారు. వీటి మధ్యలో గొబ్బెమ్మలు ఉంచుతారు. ముగ్గును లక్ష్మీదేవికి చిహ్నంగా భావిస్తారు. గొబ్బెమ్మలను పూజిస్తే శుభాలు కలుగుతాయన్నది నమ్మకం.

### డూడూబ సవన్నలస ందళ్లు

రావమ్మా మహాలక్ష్మీ.. రావమ్మా.. అంటూ హరిదాసుల సంకీర్తనలు, పిల్లాపాపలు సల్లంగుండాలని డూడూ బసవన్నలు దీవించే దృశ్యాలు నేడు పూర్తిగా కనుమరుగయ్యాయనే చెప్పాలి. అప్పుడప్పుడు అడపాదడపా కనిపించే దృశ్యాలను తిలకించడానికి పిల్లలు ఆరాటపడడం కనిపిస్తున్నది.



### ఊరూరా కైట్ ఫెస్ట్

### తయారీ విధానం

పంతగులను తయారు చేయటానికి జెండా, న్యూస్ పేపర్లు వాడేవారు. ప్రస్తుతం ప్లాస్టిక్‌ను వాడుతున్నారు. ముందుగా పేపర్‌ను చతురస్రాకారంలో తీసుకుని కత్తిరించాలి. రెండు వెదురు పుల్లలను తీసుకుని ఒక మూల నుంచి మరో మూలకు పుల్లను అతికించాలి. తర్వాత రెండో పుల్లను అర్ధచంద్రకారంలో ఒక మూల నుంచి మరో మూలకు అతికించాలి. దీంతో గాలిపటం తయారవుతుంది. అయితే ఎగరాలంటే సూత్రం ముఖ్యం. రెండు పుల్లలు కలిసే చోట ఒక ముడి మరో ముడిని కొద్ది దూరంలో కింది భాగంలో వేయాలి. సూత్రం ఆధారంగా గాలిపటానికి ధారం కట్టి గాలిలో ఎగురవేయాలి.

## పండుగకు పతంగులు సిద్ధం

గద్వాల టౌన్, జనవరి 13 : సంక్రాంతి పండుగలో ప్రత్యేకమైనది పతంగులు ఎగురవేయడం. చిన్నా, పెద్ద తేడా లేకుండా గ్రామాలు, పట్టణాల్లో ఇంటి మిద్దెలపైకి ఎక్కి పతంగులను ఎగురవేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తారు. ఒకరికొకరు పోటీ పడుతూ పతంగులను ఎగురవేస్తుంటారు. ఈ పతంగులకు 600ఏండ్ల చరిత్ర ఉందంటే ఎవరైనా నమ్ముతారా. క్రీస్తు పూర్వం 100 ఏండ్ల నుంచి 600 ఏండ్ల వరకు చైనా జనరల్స్ వారి యుద్ధ సాంకేతిక సమాచారాల కోసం గాలి పటాలను వినియోగించే వారని చరిత్ర చెబుతున్నది. అలాగే భారతదేశంలో కూడా ఎందరో రాజులు ఇదే విధానాన్ని అవలంబించారు. గాలి పటాల ద్వారా శత్రువులు ఎంత దూరంలోఉన్నారో తెలుసుకోవడానికి సులభంగా ఉండేదని, ఆ దిశగా యుద్ధాలు చేయడానికి సన్నద్ధమయ్యేవారని చరిత్ర చెబుతున్నది. అలాగే విమానాన్ని కనిపెట్టడంలో కూడా గాలి పటం పాత్ర ఉందని తెలుస్తుంది. గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. చెట్టుకు, తీగలకు గాలిపటాలు చిక్కుకున్నప్పుడు వదిలి పెట్టాలి. పిట్టగోడలు, బిల్డింగ్‌లపై ఎక్క రాదు. మైదాన ప్రాంతాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలి. మార్కెట్లో గాలిపటాలను రూ.10 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు.



## ఎన్‌హెచ్-44పై ఘోరం

- అదుపుతప్పిబో ల్తా పడిన వోల్వో బస్సు
- మంటలంటుకొని మహిళసజీ వదహనం
- గాయాలైనఏడు గురు కర్నూల్ దవాఖానకుత రలింపు
- ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నమ రో 29 మంది ప్రయాణికులు



షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమవుతున్న వోల్వో బస్సు



ప్రమాద ఘటనను తెలుసుకుంటున్న పోలీసులు



ప్రమాదానికి గురైన బస్సును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 13 : ఎన్‌హెచ్–44పై ఘోరం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తాపడిన ఘటనలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలంటుకొని తెల్లవారకముందే ఒకరి బతుకు తెల్లారింది. కాపాడమని దీనంగా వేడుకుంటూనే మంటల్లో ఆహుతైంది. ఈ హృదయ విదారక ఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకున్నది. ఎస్పీ రితిరాజ్, ఎస్సై అశోక్‌బాబు కథనం మేరకు.. అమెజాన్ జగన్ ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు (ఏపీ 39 ఎక్స్ 4663) శుక్రవారం రాత్రి 7:30 గంటలకు హైదరాబాద్‌లోని మియాపూర్ నుంచి ఏపీలోని చిత్తూరుకు బయలుదేరింది. మొత్తం 32 మంది ప్రయాణికులు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోగా.. వారితోపాటు ఇద్దరు డ్రైవర్లతో రాత్రి 11 గంటల సమయంలో ఆరాంఘర్ చౌరస్తా వద్దకు చేరగా.. అక్కడ మరో ఐదుగురు ప్రయాణికులు ఎక్కారు. స్టార్టింగ్ పాయింట్ నుంచి మధ్యరాత్రి ఒంటిగంట వరకు జడ్చర్ల సమీపంలోని మునావర్ దాబా చేరే వరకు ఒక డ్రైవర్, అక్కడి నుంచి రెండో డ్రైవర్ షాబుద్దీన్ బస్సు నడిపాడు. జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం టెన్త్ బెటాలియన్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా 2:30 గంటల ప్రాంతంలో డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తాపడింది. అప్రమత్తమైన ప్రయాణికులు బస్సులోంచి బయటకు వ చ్చారు. అయితే మెహిదీపట్నానికి చెందిన మాలతి (40) బస్సులోని సీటు కింద ఇరుక్కుపోయింది. ఆమె కేకలు విన్న తోటి ప్రయాణికులు, స్థానికుడు కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. వెంటనే షార్ట్ సర్క్యూట్‌తో బస్సులో పొగలు రావడంతో భయంతో వారు బయటకు వెళ్లిపోగా.. అకస్మాత్తుగా మంటలు అంటుకొని బస్సు పూర్తిగా దగ్ధమైంది. దీంతో కాపాడాలని ప్రయాణికురాలు దీనంగా ఆర్తనాదాలు చేస్తూనే మృత్యుఒడిలోకి చేరి సజీవ దహనమైంది. ఆమె ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సెంటర్(ఐఆర్‌ఆర్)లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నది. చిత్తూరులో ఉన్న ఆమె భర్త మారుతి శ్రీనివాస్ (వ్యాపారి) వద్దకు వెళ్తుండగా.. ప్రమాదం చోటు చేసుకున్నది. ఏడుగురికి స్వల్ప గాయాలు కాగా.. మరో 29 మంది ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.



మృతురాలు మాలతి

#### స్పందించినపో లీసులు

ప్రమాదం జరిగిన సమీపంలోని పదో పటాలం శివారులో పెట్రోల్ బంక్ వద్ద విధుల్లో ఉన్న పీసీ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, శివ వెంటనే స్పందించారు. ఇటిక్యాల ఎస్సై అశోక్‌బాబు, గద్వాల ఫైర్ సిబ్బంది, ఎన్‌ఏఐహెచ్‌కు సమాచారం అందించగా గ్యాస్ సిలిండర్లతో బస్సు వద్దకు చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న ఇటిక్యాల బ్లూకోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రవీణ్, వరదరాజు, హైవే సిబ్బంది విజయ్, షావలీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ రాజు, గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లుకు సమాచారం అందించగా అధికారులు చేరుకొని క్షతగాత్రులను సురక్షితంగా కర్నూల్ దవాఖానకు తరలించారు. ప్రయాణికు రాలు అరుణ 10 తులాల బంగారం ఉన్న బ్యాగ్‌ను మరిచిపోగా, పోలీసులు వెతికి ఆమెకు అప్పగించారు.

#### పరామర్శించినఎమ్మెల్యేలు

బస్సు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న అలంపూర్, గద్వాల ఎమ్మెల్యేలు విజయు డు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, తాసీల్దార్ నందిని, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రాజు, ఎస్సై అశోక్‌బాబుతోపాటు పలువురు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలు మాలతి కుటుంబానికి సానుభూతి తెలిపి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఎమ్మెల్యే విజయుడు కోరారు.

### రియల్ హీరో ఇమ్రాన్



శనివారం తెల్లవారుజామున బస్సు ప్రమాదం జరుగగా అందరూ భయంతో పరుగులు తీస్తుంటే ఒకే ఒక్కడు మాత్రం ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికులను కాపాడాడు. చిత్తూరుకు చెందిన ఇమ్రాన్ ఎడమచేయి విరిగినా లెక్క చేయకుండా బస్సు అద్దాలు పగులగొట్టి ఐదుగురు ప్రయాణికులను రక్షించాడు. దీంతో పోలీసులు, ప్రజలు, తోటి ప్రయాణికులు అతడిని అభినందించారు. రియల్ హీరో అంటూ అందరూ ప్రశంసలు గుప్పించారు. అయితే అతడి ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు మాత్రం కోల్పోయాడు.

## క్రీడారంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి
- పాలమూరులో అట్టహాసంగా జాతీయస్థాయి ఫాస్ట్–5 నెట్‌బాల్ టోర్నీ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 13 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి ఫాస్ట్–5 మహిళ, పురుషుల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. టోర్నీని ఎమ్మెల్యేతోపాటు నెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ విజేందర్‌సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలమూరు జాతీయస్థాయి టోర్నీకి వేదిక కావడం, 28 రాష్ట్రాల క్రీడాకారులు ఇక్కడికి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, చండీఘఢ్, ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానా, హిమచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, నాగలాండ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ జట్లు పాల్గొన్నాయి. తొలి రోజు పురుషుల విభాగంలో జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు 44–22 తేడాతో ఆంధ్రప్రదేశ్‌పై విజయం సాధించింది. మహిళా విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఏపీపై 29–11 తేడాతో బీహార్ గెలుపొందింది. మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర నెట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విక్రమాదిత్యరెడ్డి, ఖాజాఖాన్, ఉపాధ్యక్షుడు సాదత్‌ఖాన్, ట్రెజరర్ సోహెల్ ఉర్ రెహమాన్, నాయకులు ఆనంద్‌గౌడ్, వినోద్‌కుమార్, అక్షదీప్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నెట్‌బాల్ టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

ఏకాదశ దినకర్మ



మీరు మాపై చూపిన ప్రేమ, అప్యాయతలు మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి, మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి. కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవితకు బంగారు బాటలు వేసి అకాల మరణంతో అనంత లోకాలకు వెళ్ళిన మీ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...
కీ॥శే॥ శ్రీ ఆల శశివర్ధన్ రెడ్డి గారు
జననం: 08-09-1964, మరణం: 04-01-2024
భార్య:- ఆల శ్రీలత
తల్లిదండ్రులు: కీ॥శే॥ ఆల రఘుపతి రెడ్డి - శ్రీమతి ఆల వరలక్ష్మమ్మ
సోదరుడు: ఆల వెంకటేశ్వర్‌రెడ్డి - శ్రీమతి మంజుల
మాజీ ఎమ్మెల్యే, దేవరకద్ర
కుమార్తెలు: ఆల ప్రీతి, ఆల శ్రుతి
సోదరి: శ్రీమతి రాకాసి గీత - రాజవర్ధన్ రెడ్డి
అల్లుండ్లు: రాకాసి స్వరుణ్, రాకాసి వరుణ్ - శ్రీమతి హారిక
కుమార్తె - అల్లుడు: శ్రీమతి కర్ర సుష్మ - శ్రీనివాస్ రెడ్డి
మనుమండ్లు: కర్ర శ్రీజన్, కర్ర శ్రీయాన్
కార్యస్థలం: తేది: 14-01-2024, ఆదివారం రోజున ఉ॥10:30 ని॥లకు, ఏకాదశ దినకర్మ మా స్వగృహమున అన్నసాగర్ గ్రా॥, భూత్పూర్ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా నందు కార్యక్రమం జరుగును. కావున బంధుమిత్రులందరూ విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.

## పాపం పసివాడు



- జన్మించినకొ న్నిగం టల్లోనే చెత్త కుప్పలో పారేసినవైన ం
- స్థానికులుగు ర్తించి దవాఖానకుతర లింపు

తెలకపల్లి, జనవరి 13 : అభం శుభం తెలియని పసికందును చెత్త కుప్పలో పారేసిన అమానుష ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని తాళ్లపల్లిలో శనివారం చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.. శనివారం తెల్లవారుజామున తాళ్లపల్లిలోని చెత్త కుప్పలో పసికందు ఏడుస్తున్న శబ్ధం వినిపించడంతో గ్రామస్తులు వెళ్లి చూశారు. కొన్ని గంటల ముందే జన్మించిన మగ శిశువుగా గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. వారు వచ్చి నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు చిన్నారిని తరలించారు. అనంతరం మహబూబ్‌నగర్ శిశు సంక్షేమ శాఖకు తరలించి శిశువు బాగోగులు చూస్తారని సర్పంచ్ భాస్కర్‌గౌడ్ తెలిపారు.